

ఒకే ఒక్కడిలా నిలిచాడు. హేళనలు అవమానాలు భరించాడు. పరాజయాలను అస్త్రాలుగా చేసుకున్నాడు. తాను ఘన విజయం సాధించడమే కాదు ఎంతో సీనియర్ అయిన చంద్రబాబు నాయుడి పార్టీ సంక్షోభంలో కూరుకుపోకుండా కాపాడాడు. చివరకు కూటమికి అఖండ విజయం తెచ్చిపెట్టాడు. ఏళ్ల తరబడి ఆయన్ను వెక్కిరించిన నోళ్లే నేడు ఆయనకు సెల్యూట్ చేస్తున్నాయి. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల్లో గేమ్ ఛేంజర్ గా నిలిచిన జనసేనాని పవన్ కల్యాణ్ రాజకీయాల్లో సరికొత్త చరిత్ర సృష్టించారు.



# తెలుగు రాజకీయాల్లో హరిహర వీరమల్లు

**వైసీపీని అధఃపాతాళానికి తొక్కేసి మాట నిలబెట్టుకున్న జనసేనాని**

**నూటికి నూరుశాతం స్థానాలు గెలుచుకుని సరికొత్త చరిత్ర సృష్టించిన పవన్**

# వీర విజృంభణ

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

తాను వెండితెరపైనే కాదు రాజకీయ తెరపైనా పవర్ ఫుల్ స్టార్ నే అని నిరూపించుకున్నారు. ఇక రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇవ్వడానికి సిద్ధం అయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ లో టిడిపి-జనసేన-బిజెపి కూటమి మామూలు విజయం సాధించలేదు. సునామీ సృష్టించింది. 175 స్థానాలకు గానూ 164 స్థానాలు దక్కించుకుని కొత్త చరిత్ర సృష్టించింది. ఈ ఘన విజయాన్ని సాకారం చేయడంలో కీలక పాత్ర పోషించింది మాత్రం పవన్ కల్యాణే. రెండేళ్లుగా పవన్ కల్యాణ్ కూటమి ఏర్పాటు కోసం అహోరాత్రులూ శ్రమించారు. చంద్రబాబు నాయుణ్ని అరెస్ట్ చేసినపుడు నేనున్నానని నిలబడ్డారు. అక్కడికక్కడ పొత్తు పెట్టుకున్నారు. టిడిపి-జనసేనలతో బిజెపిని కలపడంలోనూ కీలక పాత్ర పోషించారు. చంద్రబాబును ఢిల్లీ పెద్దలతో కలిసి చర్చలు విజయవంతం అయ్యేలా చేశారు. ఇంత చేసినా పవన్ కల్యాణ్ కాళ్లు నేలమీదే ఉన్నాయి.ఏపీలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న పంతంతోనే పవన్ ఇదంతా చేశారు.2019 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలై ఇంచుమించు పాతాళానికి పడిపోయింది టిడిపి. గత అయిదేళ్లలో అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఘోర పరాభవాలు మూటకట్టుకుంది చంద్రబాబు నాయుడి తెలుగుదేశం పార్టీ. 2024 ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో కూడా అర్థం కాక బాబు సంక్షోభంలో ఉన్న తరుణంలో స్కిల్ స్కాంలో ఆయన్ను అరెస్ట్ చేసింది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం. ఇక టిడిపి పని ఖాళీ అని అందరూ అనుకుంటోన్న తరుణంలో తెరపైకి వచ్చిన పవన్ కల్యాణ్ టిడిపికి ఊపిరి పోశారు. కమ్మ-కాపులను ఒక్కతాటిపైకి తెచ్చేందుకు ఎంతో ఓపిగ్గా ప్రయత్నాలు చేశారు. రెండు సామాజిక వర్గాలు కలిసేలా చూశారు. చివరకు అదే సక్సెస్ ఫార్ములా అయ్యింది. కూటమి ప్రభంజనానికి కారణమయ్యింది.టిడిపితో పొత్తు పెట్టుకున్న పవన్ కల్యాణ్ పై పాలక పక్ష మంత్రులు నోరిచ్చుకుని పడిపోయారు. దానికి దీటుగా బదులిచ్చిన పవన్ కల్యాణ్ ఎక్కడా తగ్గేదే లేదన్నారు. తనని ప్యాకేజీ స్టార్ అని వైసీపీ మంత్రులు ఆరోపించినపుడు మరోసారి ఆ మాట అంటే చెప్పు తీసుకుని కొడతానని చెప్పు చూపించారు. విశాఖలో పవన్ కల్యాణ్ ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తే ప్రభుత్వం అడ్డుకుంది. హోటల్ దాటి వెళ్లకుండా అడ్డుకున్నారు. అన్నీ భరించారు. 2019 ఎన్నికల్లో పవన్ కల్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయారు. జనసేన పార్టీకి ఒక్క సీటే వచ్చింది. ఆ ఎమ్మెల్యే కూడా వైసీపీకి చేరువ అయ్యారు. అయినా నీరుగారిపోలేదు పవన్. ఒంటరి పోరాటం చేస్తూనే వచ్చారు.






పచ్చిపల్ల రాజా
జనసేన పార్టీ

పేజీ 1

అనిల్ కుమార్ కుంట....
SANDESH PLUS
93933 44405



# వన్ అండ్ ఓన్లీ పవన్



మంత్రులు చీటికీ మాటికి ఒక్కచోట కూడా గెలవలని పవన్ ఏం చేస్తారంటూ వెటకారాలాడారు. చంద్రబాబుతో పొత్తు పెట్టుకున్నప్పుడు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేదని వెక్కిరించారు. పొత్తులో భాగంగా పవన్ 21 అసెంబ్లీ స్థానాలకు పరిమితం అయినపుడు ఇన్ని తక్కువ సీట్లా అని బుగ్గలు నొక్కుకున్నారు. పవన్ పై విమర్శలు సంధించారు. వీటన్నింటికీ ఒక్కసారే పవన్ బదులిచ్చారు. తాను ఎన్ని స్థానాలు తీసుకున్నానన్నది ముఖ్యం కాదన్నారు. 50 నుండి 60 స్థానాలు తీసుకుని మెజారిటీ స్థానాల్లో ఓడే కంటే తక్కువ స్థానాలు తీసుకుని అన్నింట్లో గెలవాల న్నది తన వ్యూహం అన్నారు. అప్పుడు



# గేమ్ ఛేంజర్



అంతా నవ్వారు. అయితే ఆ నవివ్వన నోళ్లే ఇపుడు మూత పడ్డాయి. 21 స్థానాల్లో పోటీ చేసిన పవన్ 21 చోట్లా గెలిచి జనసేనకు రాజయోగం తెచ్చారు. కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించబోతున్నారు.

నిజానికి పవన్ కల్యాణ్ కూటమి ఏర్పాటు కోసం ప్రయత్నించి ఉండకపోతే.. టిడిపికి అండగా నిలబడి ఉండకపోతే..వ్యూహాత్మకంగా బిజెపిని కలిపి ఉండకపోతే.. తనని తాను తగ్గించుకుని 21 స్థానాలకే పరిమితం కాకుండా ఉండి ఉంటే.. ముఖ్యమంత్రి పదవి తనకే కావాలని పట్టుబట్టి ఉండి ఉంటే.. ఏపీలో కూటమి ఈ విజయాన్ని సాధించి ఉండేదే కాదు. పవన్ చెప్పినట్లు మరోసారి వైసీపీయే అధికారంలోకి వచ్చేది. కానీ వైసీపీని ఎట్టి పరిస్థితుల్లోనూ అధికారంలోకి రానివ్వనని ఛాలెంజ్ చేసిన పవన్ తాను అనుకున్నది అనుకున్నట్లు వ్యూహాత్మకంగా చేసి నిలబడ్డారు కాబట్టే వైసీపీ మట్టి కరిచింది. 'జగన్ ..నిన్ను అధఃపాతాళానికి తొక్కకపోతే నాపేరు పవన్ కల్యాణే కాదు' అని టిడిపి-జనసేనల మొదటి సభలో హెచ్చరించారు పవన్ కల్యాణ్. కేవలం అని ఊరుకోలేదు. ఇపుడు వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేసి తన శపథాన్ని నెరవేర్చుకున్నారు.

పవన్ కల్యాణ్ వ్యూహాలు.. పవన్ త్యాగాలు... ఆయన ప్రయత్నాలు..పకడ్బందీగా తీసుకున్న నిర్ణయాలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి పోశాయి. ఈ ఎన్నికల్లో పవన్ యాక్టివ్ రోల్ తీసుకుని ఉండకపోతే టిడిపికి ఇవే చివరి ఎన్నికలు అయ్యేవని రాజకీయ పండితులే కాదు టిడిపి సీనియర్లు సైతం అంటున్నారు. ఏపీలో కూటమి ఇంతటి విజయాన్ని సాధిస్తుందని ఎవరూ ఊహించలేదు. దీన్ని నిజం చేసిన గేమ్ ఛేంజర్.. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ వన్ అండ్ ఓన్లీ పవన్ కల్యాణే. 2019 ఎన్నికల్లో ఒక్క స్థానం మాత్రమే గెలిచిన జనసేన నేడు 21 మంది ఎమ్మెల్యేలు..ఇద్దరు ఎంపీలతో బలమైన రాజకీయ పక్షంగా అవతరించింది.

పవన్ కల్యాణ్ సాధించిన విజయం సాధారణమైనది కాదు. నూటికి నూరు శాతం స్థానాల్లో విజయాలు సాధించిన ఏకైక రాజకీయ పార్టీగా జనసేనను నిలిపారు పవన్ కల్యాణ్. తెలుగు రాజకీయాల్లో నవశకానికి నాంది పలికిన నందమూరి తారకరామారావు కూడా ఈ ఫీట్ సాధించలేదు. . 2029 ఎన్నికల నాటికి జనసేన పార్టీ ఏపీలో అత్యంత కీలకమైన అజేయమైన రాజకీయ పార్టీగా ఉంటుందనడంలో ఎలాంటి సందేహాలూ అవసరం లేదంటున్నారు రాజకీయ పండితులు. ఇన్నేళ్లూ పవన్ పై వ్యక్తిగత దాడులు చేస్తూ అసభ్యపదజాలంతో తిట్టిపోస్తూ వెటకారాలతో వెక్కిరించిన నోళ్లన్నీ ఒక్క దెబ్బకి మూత పడ్డాయి. హరి హర వీరమల్లు అనితర సాధ్యమైన యోధుడిగా రాజకీయ తెరపై మరిన్ని సంచలనాలు సృష్టించడానికి నడుం బిగించాడు.


S tv SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



అనిల్ కుమార్ కుంట....



SANDESH PLUS

93933 44405






ఉద్దండ పురం వెంకటేష్ గౌడ్

పవన్ కల్యాణ్ వీర అభిమాని

